





# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం, అక్టోబరు 26, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## తొలి దశలో 10-15 రాష్ట్రాల్లో ఎస్ఐఆర్!

కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు




## రెండు రాష్ట్రాల్లో పార్టీని అధికారంలోకి తీసుకొస్తాం

బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్‌రావు

పార్టీ బలోపేతంపై ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్‌తో చర్చలు

తెలంగాణలోనూ త్వరలో డబుల్ ఇంజిన్ సర్కార్: మాధవ్



# వీడిన కర్నూలు బస్సు ప్రమాదం మిస్టరీ..

**అసలు జరిగింది ఇదే..**



కర్నూలు: కర్నూలు బస్సు ప్రమాదం మిస్టరీ వీడింది. దర్యాప్తులో పలు కీలక విషయాలను కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ వెల్లడించారు. బైక్ నడిపిన శివశంకర్ వెనుక కూర్చున్న వ్యక్తిని ఎర్రి స్వామి(నాని)గా గుర్తించారు. శివశంకర్, ఎర్రి స్వామి ఇద్దరూ లక్ష్మీపురం గ్రామం నుండి అర్ధరాత్రి తర్వాత సుమారు 2 గంటల సమయంలో తుగ్గలి దిశగా బయలుదేరారు. ఎర్రి స్వామిని వదిలి.. తిరిగి రావడం కోసం శివశంకర్ బయలుదేరినట్లు తెలిసింది. బైక్ (పల్సర్)పై ప్రయాణించిన వీరు కియా షోరూం సమీపంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద రాత్రి 2.24 గంటలకు రూ.300 పెట్రోల్ కొట్టించుకుని తిరిగి బయలుదేరారు. బయలుదేరిన కొద్ది సేపటికే చిన్న టేకూరు సమీపంలో బైక్ స్కిడ్ అవడంతో రోడ్డు కుడి వైపున ఉన్న డివైడర్‌ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో బైక్ నడిపిన శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందగా, వెనుక కూర్చున్న ఎర్రిస్వామి స్వల్ప గాయాలతో తప్పించుకున్నాడు. ప్రమాద స్థలంలో శివశంకర్‌కు సాయం చేయడానికి ప్రయత్నించిన ఎర్రి స్వామి.. బైక్‌ను రోడ్డుపై నుంచి తీయబోయే సమయంలోనే బస్సు బైక్‌ను ఢీకొట్టి.. కొద్ది దూరం ఈడ్చుకెళ్లింది. బస్సు కింద మంటలు రావడంతో భయపడిన ఎర్రి స్వామి అక్కడి నుంచి తన స్వగ్రామమైన తుగ్గలికి వెళ్లిపోయాడు. ఈ ప్రమాదంపై ఉలిందకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తదుపరి విచారణ కొనసాగుతోందని ఎస్పీ తెలిపారు.



## గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు ఎప్పుడు?

గల్ఫ్ బాధితులను ఆప్యాయంగా పలకరిస్తున్న హరీశ్‌రావు

ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీ మంత్రి హరీశ్‌రావు

ప్రవాస తెలంగాణ వాసులకు ఇచ్చిన హామీల అమలేదీ?

జోర్డాన్ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న తెలంగాణ కార్మికులు

హైదరాబాద్: ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిన కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. బతుకుదెరువు కోసం అప్పులు చేసి జోర్డాన్, ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన కార్మికులు ఏజెంట్ల చేతుల్లో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, ఉపాధి కోసం జోర్డాన్ వెళ్లి అక్కడే చిక్కుకు పోయిన 12 మంది వలస కార్మికులు హరీశ్‌రావు చొరవతో శనివారం తెల్లవారు జామున హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో వారు హరీశ్‌రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జోర్డాన్‌లో అనేక కష్టాలు ఎదుర్కొన్న తమను ఆదుకుని,

(మిగతా 2వ పేజీలో)

# ఎవరూ రచ్చకెక్కొద్దు!

మంత్రులు, నేతల విభేదాలను అంతర్గతంగా పరిష్కరించుకోండి

సీఎం, డిప్యూటీ సీఎం, పీసీసీలకు సూచించిన కాంగ్రెస్ అధిష్టానం

స్థానిక సంస్థల ఎన్నికలు, రిజర్వేషన్ల అమలుపై చర్చలు

15 రోజుల్లోగా డీసీసీ అధ్యక్షుల నియామకం పూర్తికి నిర్ణయం

ప్రతి ఉమ్మడి జిల్లాలో కచ్చితంగా ఒక ఓసీ, ఒక బీసీ డీసీసీ అధ్యక్షుడు!

విధాన నిర్ణయాల్లో డీసీసీలకు మరింత స్వేచ్ఛ ఇవ్వాలని చర్చ







## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

సెల్ ఫోన్ దొంగలపై కాల్పులు జరిపిన డీసీపీ చైతన్య

డీసీపీపై కత్తితో దాడికి యత్నించిన సెల్ ఫోన్ దొంగ

ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపిన డీసీపీ

దొంగలకు గాయాలు... ఆసుపత్రికి తరలింపు

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో కాల్పుల కలకలం రేగింది. శనివారం సాయంత్రం చాదర్‌ఘాట్ ప్రాంతంలో ఇద్దరు సెల్ ఫోన్ దొంగలపై సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ సాయి చైతన్య స్వయంగా కాల్పులు జరిపారు. తనపై కత్తితో దాడికి యత్నించడంతో ఆయన ఆత్మరక్షణ కోసం కాల్పులు జరపాల్సి వచ్చింది. ఈ ఘటనలో ఇద్దరు దొంగలకు గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే, డీసీపీ సాయి చైతన్య శనివారం సాయంత్రం నగర పోలీస్ కమిషనర్ కార్యాల యంలో సమావేశం ముగించుకుని తిరిగి తన కార్యాల యానికి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. చాదర్ ఘాట్ విక్టరీ ప్లే గ్రౌండ్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు ఒకరి నుంచి సెల్‌ఫోన్ లాక్కొని పారిపోవడాన్ని ఆయన గమ నించారు. వెంటనే అప్రమత్తమైన డీసీపీ, తన గన్‌మెన్‌తో కలిసి వారిని

(మిగతా 2వ పేజీలో)

# ఎవరూ రచ్చకెక్కొద్దు!



చర్చించారు. ఈ సందర్భంగా ఇటీవల పలువురు రాష్ట్ర మంత్రులు, నేతల మధ్య పొడచూపిన విభేదాలపై ఆయన ప్రశ్నించినట్లు తెలిసింది. అయితే, వివాదాలను పరిష్కరించే దిశగా తీసుకున్న చర్యలను ఆయనకు రాష్ట్ర నేతలు వివరించారు. సమస్యలపై అంతర్గతంగా చర్చించుకోవా లని, రచ్చకెక్కవద్దని నేతలకు కేసీ ఈ సందర్భంగా సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీలకు 42% రిజర్వేషన్లపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. బీసీ రిజర్వేషన్లపై నవంబర్ 3న హైకోర్టులో విచారణ ఉన్నందున ఆ తర్వాత మరోసారి ఈ అంశంపై చర్చించాలని నిర్ణయించినట్లు సమాచారం.

### పక్షం రోజుల్లో కొత్త డీసీసీలు

పార్టీ సంస్థాగత నిర్మాణంలో ప్రధానపాత్ర పోషించే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల నియామకాలను పక్షం రోజుల్లో పూర్తి చేయాలని ఏఐసీసీ నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా పరిశీలకుల నుంచి అందిన నివేదికలు, స్థానిక సమీకరణలు, నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ సమర్థులైన వ్యక్తులను అధ్యక్షులుగా నియమించాలని నిర్ణయించారు. ముందునుంచీ చెబుతున్నట్లుగా పార్టీ పదవుల్లోనూ 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తూ, మహిళలకు ప్రాధాన్యమిస్తూ అన్ని వర్గాలవారికి న్యాయం చేయాలని భావిస్తోంది. మీనాక్షి నటరాజన్, రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, మహేశ్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్‌లతో కేసీ వేణుగోపాల్ ఇందిరాభవన్‌లో శనివారం సమావేశమై రెండు గంటలపాటు చర్చించారు. రాష్ట్ర పరిశీలకుల నుంచి వచ్చిన పేర్లను ముందుపెట్టుకొని జిల్లాలవారీగా నేతల నుంచి విడివిడిగా అభిప్రాయాలను సేకరించారు.

### కచ్చితంగా ఒక ఓసీ, ఒక బీసీ..

ఈ భేటీలో ప్రధానంగా జిల్లాలవారీగా పరిశీలనకు వచ్చిన ముగ్గురు అభ్యర్థుల పేర్లపై అభిప్రాయాలను సేకరించినట్లు తెలిసింది. ప్రతి ముగ్గురు పేర్లలో ఒక ఓసీ, ఒక బీసీ ఉన్నారని చెబుతున్నారు. జిల్లాల్లో ఉండే కుల సమీకరణలు, అభ్యర్థి బలాబలాలు, పార్టీపై ఉన్న నిబద్ధతను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థిత్వాలపై చర్చించారు. కొన్ని జిల్లాల నుంచి మంత్రులు, ఎమ్మెల్యేల బంధువులు, మిత్రుల పేర్లు రాగా వాటిని పక్కనపెట్టారని, మరికొన్ని జిల్లాల్లో పార్టీ అధికారంలోకి వచ్చాక కొత్తగా చేరినవారి పేర్లను ప్రత్యేకంగా గుర్తించి జాబితా నుంచి తొలగించారని తెలుస్తోంది. ఇప్పటికే అధ్యక్ష పదవుల్లో ఉన్నవారిని సైతం జాబితాల నుంచి తొలగించి మిగతా పేర్లపైనే ఎక్కువగా చర్చలు జరిగినట్లు తెలిసింది. అభిప్రాయాల సేకరణ ప్రక్రియ పూర్తయిన దృష్ట్యా, ఇందులో 42 శాతం బీసీలు ఉండేలా హైకమాండ్ తన తదుపరి చర్చలు కొనసాగించనుంది. ప్రతి ఉమ్మడి జిల్లాకు ఒక ఓసీ, ఒక బీసీ అధ్యక్షుడు ఉండేలా అభిప్రాయాలు వచ్చినట్లు తెలిసింది. ఈ లెక్కన కచ్చితంగా 9 మంది రెడ్లు, 13%–%14 మంది బీసీలకు అవకాశం దక్కుతుందని చెబుతున్నారు.

### డీసీసీలకు మరింత స్వేచ్ఛ

పార్టీ దీర్ఘకాలిక సంస్కరణల్లో భాగంగా జిల్లా యూనిట్లకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. నియోజకవర్గ అభ్యర్థులు మొదలు, పార్టీ, ప్రభుత్వ నియామకాల్లో వారి సూచనల మేరకే పదవుల పంపకాలు, జిల్లా స్థాయి సమస్యలపై పోరాటాలు చేసే స్వేచ్ఛ వారికి ఇచ్చే దిశగా ఈ భేటీలో సమాలోచనలు జరిగినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. సంస్థాగత ఎన్నికల నుంచి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలకు డీసీసీలే జవాబుదారీగా ఉండాలని, వారి అభిప్రాయం మేరకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పార్టీ విధానాల రూపకల్పన ఉండేలా భవిష్యత్తులో నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. 'కేసీతో సంస్థాగత వివరాలపై చర్చించాం. అడిగిన వివరాలు అందించాం. సలహాలు, సంప్రదింపులు జరిపాం'అని తెలిపారు. అయితే, ఎప్పటిలోగా డీసీసీలను ప్రకటిస్తారన్నది మాత్రం చెప్పలేదు. 15 రోజుల్లోగా డీసీసీలను ప్రకటించాలని ఏఐసీసీ భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# రెండు రాష్ట్రాల్లో పార్టీని అధికారంలోకి తీసుకొస్తాం

**బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్‌రావు**

**పార్టీ బలోపేతంపై ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్‌తో చర్చలు**

**తెలంగాణలోనూ త్వరలో డబుల్ ఇంజిన్ సర్కార్: మాధవ్**



హైదరాబాద్: రెండు తెలుగు రాష్ట్రాల్లో తమ పార్టీని బలోపేతం చేయడంతోపాటు అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో పార్టీని బలోపేతం చేయడంపై రాంచందర్‌రావు, ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్‌లు శనివారం ఇక్కడి బీజేపీ కార్యాలయంలో చర్చలు జరిపారు. ఏపీ బీజేపీ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి హైదరాబాద్‌కు వచ్చిన మాధవ్, రాంచందర్‌రావుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రెండు రాష్ట్రాల్లో కేంద్ర పథకాలు అమలవుతున్న తీరు, వాటిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లడంపై సమాలోచనలు జరిపారు. సమావేశం తర్వాత రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడుతూ, పార్టీని మరింత విస్తరిస్తామని తెలిపారు. మాధవ్ మాట్లాడుతూ.. గతంలో బీజేపీ యువమోర్చా, పార్టీ ఉపాధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా, జాతీయ కార్యదర్శిగా పనిచేసిన సందర్భాల్లో పలుమార్లు హైదరాబాద్ కేంద్రంగా కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలోనూ త్వరలోనే డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పాటు అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ కార్యాలయానికి రావడం స్వగృహానికి వచ్చినట్లుగా ఉందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఏపీలోనూ విస్తృత పరిచయాలు ఉన్న రాంచందర్‌రావు ఇక్కడ అధ్యక్షుడు కావడం ఆనందంగా ఉందన్నారు.



# రేపు బంగాళాఖాతంలో తుపాను

**తదుపరి 24 గంటల్లో**

**తీవ్ర తుపానుగా మారే అవకాశం**

**రానున్న నాలుగు రోజులకు**

**ఎల్లో అలర్ట్ జారీచేసిన వాతావరణ శాఖ**

హైదరాబాద్: ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం మరింత బలపడి తీవ్ర అల్పపీడనంగా మారింది. ఇది క్రమంగా పశ్చిమ దిశలో కదిలి శుక్రవారం ఉదయం 5.30 గంటల ప్రాంతంలో వాయుగుండంగా మారింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో విశాఖపట్నం నుంచి ఆగ్నేయంగా 970 కిలోమీటర్లు, చెన్నైకి తూర్పు ఆగ్నేయంగా 970 కిలోమీటర్లు, కాకినాడకు ఆగ్నేయంగా 990 కిలోమీటర్ల దూరంలో ఇది కేంద్రీకృతమై ఉంది. ఈ వాయుగుండం మరింత బలపడి ఆదివారం ఉదయంకల్లా తీవ్ర వాయుగుండంగా మారనున్నట్లు వాతావరణ శాఖ స్పష్టం చేసింది. తదుపరి 24 గంటల్లో ఈ తీవ్ర వాయుగుండం బలపడి సోమవారం నాటికి తుపానుగా మారుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. అనంతరం తుపాను మరింత బలపడి ఈనెల 28వ తేదీనాటికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆ తర్వాత తీవ్ర తుపాన్ ఉత్తర వాయవ్య దిశలో కదులుతూ కాకినాడకు సమీపంలో 28వ తేదీ సాయంత్రానికి తీవ్ర తుపానుగా తీరాన్ని దాటే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

### నాలుగు రోజులపాటు మోస్తరు వర్షాలు..

బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం, తదుపరి తుపాను ప్రభావం రాష్ట్రంపైన మధ్యుస్తంగా ఉంటుందని వాతావరణ శాఖ అంచనావేసింది. రానున్న నాలుగు రోజులుపాటుటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ సూచిస్తోంది. కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కూడా నమోదు కావచ్చని చెబుతూ, రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

పట్టుకునేందుకు వెంబడించారు. ఈ క్రమంలో దొంగల్లో ఒకరు డీసీపీపై కత్తితో దాడికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో జరిగిన తోపులాటలో డీసీపీ కిందపడిపోయారు. అనంతరం ఇద్దరు దొంగలు పారిపోయేందుకు ప్రయత్నించగా... డీసీపీ, గన్ మెన్ రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. దాంతో దొంగలు గాయపడి, పోలీసులకు పట్టుబడ్డారు. పోలీసులు ఇద్దరినీ అదుపులోకి తీసుకుని చికిత్స నిమిత్తం బంజారాహిల్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న సౌత్ ఈస్ట్ జోన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. స్వల్పంగా గాయపడిన డీసీపీ సాయి చైతన్యకు మలక్ పేట ఆసుపత్రిలో చికిత్స అందించారు. పట్టుబడిన నిందితుడి నేర చరిత్రపై పోలీసులు ఆరా తీస్తున్నారు. విధి నిర్వహణలో డీసీపీ సాయి చైతన్య చూపిన చొరవ, ధైర్యాన్ని పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# చొరబాటుదారులను వెళ్లగొట్టుడే..

**వారిని గుర్తించి, ఓటు తొలగించి, స్వదేశాలకు పంపిస్తాం**

**కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టీకరణ**

నలంద: బిహార్‌లో జంగిల్‌రాజ్ మళ్లీ రావాలా? లేక రాష్ట్రం అభివృద్ధి పథంలో ప్రయాణం కొనసాగించాలా? అనేది ఈ ఎన్నికలే తేల్చబోతున్నాయని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చెప్పారు. చొరబాటుదారుల ఓట్ల కోసమే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)ను ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. మన దేశంలో తిష్టవేసిన చొరబాటుదారులందరినీ గుర్తించి, ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించి, వారిని సొంత దేశాలకు పంపించడం తథ్యమని తేల్చిచెప్పారు. చొరబాటుదారులను బిహార్‌లో ఉండిపోనివ్వాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెబుతున్నారని ఆక్షేపించారు. చొరబాటుదారులను కాపాడేందుకు ఆయన ఎన్ని ర్యాలీలు నిర్వహించినా ఫలితం ఉండదని స్పష్టంచేశారు. చొరబాటుదారులను బయటకు వెళ్లగొట్టక తప్పదని పునరుద్ఘాటించారు. అక్రమంగా మనదేశంలోకి ప్రవేశించినవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. రాహుల్ గాంధీ బిహార్‌లో ఓటర్ అధికార్ యాత్ర పేరిట చొరబాటుదారులను కాపాడే యాత్ర నిర్వహించారని ధ్వజమెత్తారు. అమిత్ షా శనివారం బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభల్లో ప్రసంగించారు. రాష్ట్రంలో ఎన్డీఏ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మొద్దని ప్రజలను కోరారు. ఒకవేళ లాలూ%–%రబ్రీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మరోసారి జంగిల్‌రాజ్ తప్పదని ఆందోళన వ్యక్తంచేశారు. ఎన్డీఏ మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే అభివృద్ధిలో బిహార్ మొత్తం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

### అందుకోసమే లాలూ, సోనియా ఆరాటం

బిహార్‌లో నలంద యూనివర్సిటీ పూర్వ వైభవాన్ని ప్రధాని నరేంద్ర మోదీ పునఃప్రతిష్ఠించారని అమిత్ షా తెలిపారు. ఇప్పుడు వంద మంది భక్తియార్ ఖిల్జీలు వచ్చినా ఈ యూనివర్సిటీని ధ్వంసం చేయలేరని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వ సుపరిపాలన కారణంగానే బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు కేవలం రెండు దశల్లో జరుగుతున్నాయని చెప్పారు. లాలూ ప్రసాద్ యాదవ్ హయాంలో ఆరు దశల్లో ఎన్నికలు జరిగాయని గుర్తుచేశారు.





## సంస్కృతి సంప్రదాయానికి సదర్ ప్రతీక

**::: భువనగిరి సదర్ సమ్మేళనంలో పాల్గొన్న డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి పట్టణ కేంద్రంలో జరిగిన సదర్ సమ్మేళనంలో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ యాదవ సామాజిక వర్గం అత్యంత వైభవంగా నిర్వహించే సదర్ సమ్మేళన ఉత్సవం ఘనంగా జరిగాయి అన్నారు, సంస్కృతి సాంప్రదాయానికి సదర్ ప్రతీకా అన్నారు, సదర్ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో సదర్ నిర్వాహకులు యాదవ సంఘం నాయకులు యాదవ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తొలి దశలో 10-15 రాష్ట్రాల్లో ఎస్ఐఆర్!

**::: కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు**

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రి య చేపట్టడానికి కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో తొలుత ఈ ప్రక్రియను పూర్తిచేయాలని నిర్ణయించినట్లు అధికార వర్గాలు శనివారం వెల్లడించాయి. అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, పశ్చిమ బెంగాల్‌లో 2026లో ఎన్నికలు జరగబోతున్నాయి. తొలి దశలో 10 నుంచి 15 రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ నిర్వహించే అవకాశం ఉంది. తొలి దశ ఎస్ఐఆర్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను వచ్చే వారమే ప్రకటించనున్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో ఎస్ఐఆర్‌ను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని ఎన్నికల సంఘం భావిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న లేదా జరగబోయే రాష్ట్రాల్లో ఎస్ఐఆర్‌ను ఇప్పుడే ప్రారంభించవద్దని నిర్ణయించింది. ఎందుకంటే ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బ ంది స్థానిక సంస్థల ఎన్నికల్లోనే తలమునకలై ఉంటారు. ఎస్ఐఆర్ విధుల్లో వారు పాల్గొనే పరిస్థితి ఉండదు కాబట్టి తదుపరి దశలోనే ఈ ప్రక్రియ చేపడతారు. బిహార్‌లో ఇటీవల ఎస్ఐఆర్‌ను పూర్తిచేసిన సంగతి తెలిసిందే. సమగ్ర సవరణ తర్వాత 7.42 కోట్ల మంది ఓటర్లతో తుది జాబితాను ఎన్నికల సంఘం ప్రచురించింది. అనర్హులైన 3.66 లక్షల మంది పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించింది. ఓటర్లు మరణించడం, శాశ్వతంగా వలస వెళ్లడం, డూప్లికేట్ ఎంట్రీ తదితర కారణాలతో ఈ పేర్లను తొలగించినట్లు ఎన్నికల సంఘం తేల్చిచెప్పింది. ఇదిలా ఉండగా, పశ్చిమ బెంగాల్‌లో నవంబర్ 1 నుంచి ఎస్ఐఆర్ ప్రారంభించబోతున్నట్లు తెలుస్తోంది.



# ఆ రెండు చోట్లా ఉప ఎన్నికలు ఖాయం

ఆయన పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహంపై కేటీఆర్ పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ ఎన్నికలో పార్టీ గెలుపు ఖాయమని అన్నారు. భారీ మెజారిటీకోసం కష్టపడాలని నేతలకు సూచించారు. శనివారం ఆయన తెలంగాణ భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నాయకులందరూ కలసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు ఉన్న బలాన్ని ఈ ఉప ఎన్నికలో చాటాల్సిన అవసరం ఉందన్నారు. 'బీఆర్ఎస్ నాయకులు, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లకు హైదరాబాద్ సమస్యలపై అవగాహన ఉంది. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, అమలు చేసిన పథకాలను ప్రజలకు మరోసారి గుర్తు చేయాలి'అని కేటీఆర్ సూచించారు. ప్రచారంలో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు గుర్తు చేయడంతో పాటు నగరంలో రోజురోజుకూ దిగజారుతున్న పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మురికినీటి కాలువల నిర్వహణ వంటి సమస్యలను ఎత్తి చూపాలన్నారు. హైదరాబాద్ అభివృద్ధిని పక్కన పెట్టి, కాంగ్రెస్ కేవలం రాజకీయాలకే పాల్పడుతోందన్నారు.

### జూబ్లీహిల్స్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర

జూబ్లీహిల్స్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభమవుతుందని, ఈ నియో జకవర్గంలో తిరిగి గులాబీ జెండాను ఎగురవేస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం తెలంగాణభవన్‌లో షేక్‌పేట డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు తోట మహేశ్‌తో పాటు పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కేటీఆర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు.

## వనస్థలిపురంలో 26 న బ్రాహ్మణ వధూవరుల 17వ వార్షిక వివాహ పరిచయ వేదిక




ఎల్బీనగర్,25 అక్టోబర్:బ్రాహ్మణ వధూవర పరిచయ వేదిక వనస్థలిపురం ఫేస్ 4 గురుద్వారా ప్రక్కన రామాలయంలో ఆదివారం ఉదయం 9 గం ల నుండి ప్రారంభ మవుతుందని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పోచంపల్లి శ్రీధర రావు, నందిరాజు లక్ష్మీ నారాయణ తెలియచేశారు. ముఖ్య అతిథి బసవరాజు శ్రీనివాస్, చీఫ్ కో ఆర్డినేటర్ , బ్రాహ్మణ ఆర్గనైజేషన్ ఫర్ సోషల్ సర్వీసు పరిచయ వేదిక పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. వేదిక వద్ద స్పాట్ రిజిస్ట్రేషన్ ఏర్పాటు చేసినట్లు గౌరవ అధ్యక్షులు చింతపల్లి మంగపతి రావు తెలిపారు. రాష్ట్ర స్థాయిలోని అవివాహిత వధూవరులు శాఖా బేధం లేకుండా ఈ సదవకాశాన్ని తమ జీవిత భాగస్వామి కోసం సద్వినియోగించు కోగలరని అసోసియేషన్ సంఘటనా కార్యదర్శి పోగుల రాంబాబు విజ్ఞప్తి చేశారు. అవివాహిత పురోహితులు, అర్చకులు, వేద పండితులు ఉచితముగా వారి వివరములు స్పాట్ లో పేర్లు నమోదు చేసు కోవచ్చని వేదిక కన్వీనర్ చంద్రశేఖర్ రావు తెలిపారు. వధూవరులు, తల్లిదండ్రులు , వివాహ సమాచార కేంద్ర నిర్వాహకులు అధిక సంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలని ఎన్ వి రమణ రావు, స్థానిక అడ్వకేట్ , అసోసియేషన్ సంఘటనా కార్యదర్శి కోరారు.






## శ్రీ సరస్వతి శిశు మందిర్ లో స్ఫూర్తిదాయక కార్యక్రమం

కల్వకుర్తి అక్టోబర్ 25 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో సప్తశక్తి సంఘం మాతృమండలి ఆధ్వర్యంలో ఒక స్ఫూర్తిదాయక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వీరెడ్డి భాగ్య, ముఖ్య అతిథిగా నిర్మల,రాజ్యలత హాజరయ్యారు. వీరు మాట్లాడుతూ..సమాజ నిర్మాణంలో మహిళ యొక్క పాత్ర అపారమని, నారీశక్తి కేవలం కుటుంబానికే కాక సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. "నారీ శక్తి యొక్క ప్రాధాన్యం", "కుటుంబ ప్రబోధన్,పర్యావరణంలో స్త్రీ యొక్క పాత్ర" వంటి అంశాలపై వారు విలువైన ప్రసంగాలు చేశారు. స్త్రీలు విద్య, సేవ, పర్యావరణ సంరక్షణ రంగాల్లో ముందంజలో ఉండి, తద్వారా సమాజ అభివృద్ధికి మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు,సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో శేరిలింగంపల్లి బిజెపి నేతలు..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలందరూ చైతన్యవంతంగా ఆలోచించి బీజేపీ కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలనీ కోరుతూ మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి నా యకులు కోరారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రోజు షేక్ పేట్ డివిజన్ ఓయూ కాలనీ లో నిర్వహించిన ఇంటి ఇంటి ప్రచార%శీ% నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ,బిఆర్ఎస్ ప్రజలకు చేసిందేమీ లేదని, మాయమాటలతో మభ్యపెట్టి మోసం చేసి గెలవాలని చూస్తున్నాయని అన్నారు. ప్రజలందరూ చైతన్యవంతంగా ఆలోచించి కమలం పువ్వు గుర్తు కు ఓటు వేసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, మాణిక్ రావు, గుండె గణేష్ ముదిరాజ్, జె. శ్రీను బూత్, అధ్యక్షుడు, వినాయక రాజ్, పార్నంది నాగులు, జె రాము, లలిత, సుమలత, విజేందర్ సింగ్, ప్రభాకర్ మొదలగువారు పాల్గొన్నారు.



## ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ లుగా గ్రూప్ వన్ అభ్యర్థులు

మిర్యాలగూడ అక్టోబర్ 25:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలో ప్రభుత్వ శాఖల పనితీరుపై ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు. ఇటీవల జరిగిన టిజిపిఎస్సి గ్రూప్ ఒన్ లో మంచి ర్యాంకుతో డిప్యూటీ కలెక్టర్ పోస్టులు పొందిన మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎం.పవన్ కుమార్, ఎం.వెంకటేశ్వర్లు లను రాష్ట్ర ప్రభుత్వం ప్రొబెషన్ పీరియడ్ నల్లగొండ జిల్లాలో నిర్వహించేందుకు కేటాయించారు. మిర్యాలగూడ, దేవరకొండ రెవిన్యూ డివిజన్ లలో వారు క్షేత్ర స్థాయిలో రెవిన్యూ అధికారులు, సిబ్బందితో కలిసి వెళ్లి అవగాహన పొందుతున్నారు. రెవిన్యూ శాఖయే కాక ఇతర శాఖల పనితీరు తెలుసుకుంటున్నారు. మిర్యాలగూడలో నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ సలహాలు పొందుతూ డివిజన్ పరిపాలన అధికారి బి.శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్ ఎస్.సురేష్ కుమార్ క్షేత్ర స్థాయిలో రెవిన్యూ పనులు, భూ భారతి, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీకీ ముందు క్షేత్ర స్థాయిలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ చేసే విచారణ, ల్యాండ్ సర్వే, ఆస్తిమార్పిడి, నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ అస్సెస్మెంట్ కాకుండా పంచాయతీ రాజ్, మునిసిపల్ పరిపాలన, ఆర్ అండ్ బి, పిహెచ్సి, ప్రభుత్వ వైద్యశాలల నిర్వహణ, ప్రభుత్వ విద్యాసంస్థలు, అంగన్వాడీలు తదితర అంశాలను క్షుణ్ణంగా తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎగ్జిక్యూటివ్ జాబ్ కాబట్టి 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని అర్థమవుతుందన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ఎమ్మెల్యే కసిరెడ్డి విస్తృత ప్రచారం

కల్వకుర్తి అక్టోబర్ 25 వార్త మిర్రర్ ప్రతినిధి:- జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రచారాన్ని వేగవంతం చేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి వెంకటగిరి కాలనీలో విస్తృతంగా ప్రజలతో కలుసుకుని ప్రచారం నిర్వహించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులకు రూ.15,000 "రైతు రుణమాఫీ", 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, గృహిణుల కోసం "గ్రుహలక్ష్మీ పథకం", పెద్దలకు "చేయూత పథకం" ఉద్యోగుల సంక్షేమానికి డీఏ పెంపు, ఉచిత వైద్యం కోసం ఆరోగ్య శ్రీ విస్తరణ వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వివరించారు.ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు.జూబ్లీహిల్స్ ప్రజలు కూడా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించి, ఈ అభివృద్ధి పథకాలు మరింత విస్తరించేలా చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, జిల్లెల్ల రాములు (ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు చిన్న రామ్ రెడ్డి, శ్రీను, బాలు



నాయక్ తో పాటు కాంగ్రెస్ నాయకులు రాహులు, సంతు యాదవ్, శివ, భాస్కర్, శేఖర్, జంగయ్య గౌడ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు చట్టంపై అవగాహన కల్పించిన పోలీసులు

**- సిఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి**




కల్వకుర్తి, అక్టోబర్ 24 (మిర్రర్ ప్రతినిధి):నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ రఘునాథ్ వైభవ్ గైక్వాడ్ ఆదేశాల మేరకు, అమరవీరుల దినోత్సవం వారోత్సవాలలో భాగంగా కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి సిఐ నాగార్జున విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో రోజువారీ జరిగే సేవలు, పోలీసుల విధులు, సీసీటీవీ వినియోగం, డయల్ 100 సేవ, ఉమెన్ సేఫ్టీ, చట్టాలపై అవగాహన, పోలీస్ వైర్లెస్



కమ్యూనికేషన్, షీ టీమ్స్ వంటి అంశాలపై వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులు పోలీస్ స్టేషన్‌లో జరుగుతున్న వివిధ విధుల గురించి ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్సైలు మాధవరెడ్డి, రాజశేఖర్, ఏఎస్ఐ శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య, ఇతర పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు,50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చట్ట0,పోలీస్ సేవల పై అవగాహన, మరియు సమాజ భద్రత పట్ల బాధ్యతాభావం పెంపొందించడమే లక్ష్యమని పోలీసులు తెలిపారు.

# యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫ్రీ మెగా మెడికల్ క్యాంపు...

**శ్రీరంగాపురం కాలనీ, మియాపూర్ మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ , బిగ్ టీవీ సహకారం తో..**

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మరియు చైర్మన్ ,మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరంగాపురం గణేష్ మండపం వద్ద శ్రీ రంగాపురం కాలనీ నందు మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు.ఈ మెడికల్ క్యాంపుకు ముఖ్య అతిథులుగా వి. జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జ్, టిపి సి సి జనరల్ సెక్రటరీ, జి హెచ్ ఎం సి స్టాండింగ్ కమిటీ సభ్యులు, ఉప్పలపాటి శ్రీకాంత్ మియాపూర్ 108 డివిజన్ కార్పొరేటర్, మువ్వ సత్యనారాయణ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,పూవ్వాడ నయన్ రాజ్ మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, శ్రీమతి శ్రీవిద్య మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ సీఈఓ యలమంచి ఉదయ్ కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గా మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గా సేవలందిస్తూ సామాజిక సేవ పట్ల నిబద్ధతతో, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో పనిచేస్తు ప్రజల మన్ననలు అందుకుంటున్న మియాపూర్ కి చెందిన యువ నాయకుడు యలమంచి ఉదయ్ కిరణ్ , ఇటీవల రెండు ప్రతిష్టాత్మక జాతీయ గౌరవాలను అందుకుని తెలంగాణకు, మియాపూర్‌కు గర్వకారణంగా నిలిచారు.సేవా ప్రస్థానంలో కీలక కార్యక్రమాలు: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పుస్తకాలు, జ్యామితీ బాక్సులు పంపిణీ.. చలివేంద్రాలు మియాపూర్ డివిజన్‌లో వేసవిలో ఉచిత తాగునీరు, వృద్ధాశ్రమాల్లో పండ్ల పంపిణీ %-% పోషకాహార పరిరక్షణ మెగా మెడికల్ క్యాంపులు ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ, అనాథ ఆశ్రమాల్లో ఆహార పంపిణీ ఆరోగ్యకరమైన భోజనాలు, వికలాంగుల కోసం ప్రత్యేక అవసరాలు అవసరమైన సామగ్రి పంపిణీ, ఆహారంతో పాటు పుస్తకాలు వికలాంగుల కోసం జీవనోపాధి, విద్యా మద్దతు,యువత కోసం క్రీడా ప్రోత్సాహం అవార్డులు, క్రీడా కిట్లు పంపిణీ,వాలీబాల్, కేరమ్ బోర్డులు పంపిణీ వినోదం కోసం ఆట పరికరాలు, ఉచిత మందుల పంపిణీ అవసరమైన వారికి ఆరోగ్య సహాయం, బెడ్ షిట్ ల పంపిణీ హైజీన్, సౌకర్యం కోసం, దృష్టి పరీక్షల శిబిరాలు %-% ఉచిత కంటి పరీక్షలు, కన్సల్టేషన్,పేద విద్యార్థులకు ఫీజు సహాయం విద్యను కొనసాగించేందుకు మద్దతు, కాలెండర్ విడుదల పంపిణీ సంఘీకతకు మార్గదర్శకంగా మహిళా దినోత్సవ వేడుకలు %-% ప్రేరణాత్మక మహిళలకు గౌరవం, గ్రేస్ అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం ప్రేమను ఆహార రూపంలో పంచడం,జి హెచ్ ఎం సి కార్మికులకు ఫుడ్ డ్రైవ్ %-% ఫ్రంట్‌లైన్ వర్కర్లకు కృతజ్ఞత,సమ్మర్ కూలింగ్ స్టేషన్లు %-% ప్రతీ వేసవిలో విశ్రాంతి కేంద్రాలు, అనుబంధ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు %-% వెనుకబడిన ప్రాంతాలకు వైద్య సేవలుయలమంచి ఉదయ్ కిరణ్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు ప్రజల హృదయాలను తాకుతూ, మియాపూర్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మద్దతును పొందుతున్నాయి. అటు రాజకీయ రంగంలో కూడా అందరూ మన్ననలు పొందుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. గొప్ప పరిణామం అని,ఇంతటి గొప్ప కార్యక్రమం చేపట్టడం చాలా ఆనందంగా ఉందని నిర్వాహకులను అభినందించారు. యలమంచి ఉదయ్ కిరణ్ తన టీం సభ్యులు వారి సేవలను ఇంకా విస్తృత పరిచి మంచి పేరు తెచ్చుకోవాలి అని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంతో మంది వ్యాధిని గుర్తించలేక వైద్యానికి దూరమవుతూ అనేక రోగాల బారిన పడుతున్నారని,రోగికి వచ్చిన వ్యాధిని గుర్తించలేక హాస్పిటల్‌కి వెళ్లే స్థోమత లేక దుర్భరమైన జీవితం గడుపుతూ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అలాంటి వారి కోసం



యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చి ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయం అని,నిర్వాహకులను,వైద్యులను అభినందించారు.. అనంతరం యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ లో వివిధ రకములైన సేవా కార్యక్రమాలకి నాకు సహకరించి ప్రోత్సహిస్తున్న ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారికి మా టీం తరుపున వారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు అని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే "ఈ మెగా మెడికల్ క్యాంప్ ద్వారా అనేక మంది కి అవసరమైన వైద్య సహాయం అందించడంలో మా ప్రయత్నం విజయం సాధించింది. మియాపూర్ డివిజన్‌లోని ప్రజల సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తాము" అని తెలిపారు.అలాగే, మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ హాస్పిటల్, యాజమాన్యానికి ఉచిత రవాణా మరియు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ప్రజల ఆరోగ్యమేలుకు, మెరుగైన ఆరోగ్య పరిష్కారాలను అందించేందుకు చేసిన గొప్ప ప్రోత్సాహక చర్యలకు సహకారం అందిస్తున్న బిగ్ టీవీ మేనేజ్మెంట్ కూడా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. సందర్భంగా శ్రీ రంగాపురం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు.సుమారుగా 600 లమంది కి పైగా వివిధ ఆరోగ్య పరీక్షలు ఈ క్యాంపులో చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో కేశవ్ రావు (అధ్యక్షులు), బి ప్రసాద్ (ఉపాధ్యక్షులు), కెకె మూర్తి రాజు (జనరల్ సెక్రటరీ), రమేష్ పి (జాయింట్ సెక్రటరీ), శ్రీరాములు (కోశాధికారి), గోపాల్ , ఎం.ఎస్.ఎన్. రాజు , షాబుద్దీన్ గారు, రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్ , పట్వారీ శశిధర్, మద్రపు గంగాధర్, ఆలపాటి శివాజీ, కావూరి ప్రసాద్, రావిపాటి వెంకటేశ్వర్లు, కనిగంటి ప్రభాకర్, పట్టాభి నల్లూరి, మన్నేపల్లి సాంబశివరావు, రావిపాటి కోటేశ్వరరావు, రాచమల్ల భాస్కర్ గౌడ్, సిహెచ్ సాంబయ్య, రాజేశ్వరి వెంకటేశ్వర్లు, మిర్యాల ప్రీతం, సాయి కృష్ణ, సాధన, సత్య రెడ్డి, తాండ్ర రామచంద్ర గౌడ్, పద్మిని ప్రియదర్శిని, వెంకటేష్, గోకినపల్లి రమేష్, శివ ముదిరాజ్ ప్రవీణ్, నాగ సాయి, నరేష్, వినోద్, వంశీ చౌదరి, వాసు కామినేని, సాయి నిఖిల్, రత్న చారి, నాగ సాయి బొబ్బ, మధు, శరత్, రాధా కృష్ణ, శివ ప్రసాద్, సర్దార్, నరేష్, కర్రి నాని, తులసి, నరేష్, దినేష్ గౌడ్, కార్తీక్, కేవీ రావు, బాషా, రవి, వెంకటేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్, ఇరాన్ జగన్ రామస్వామి, కిరణ్, బండి రామకృష్ణ, సురేష్, మహమ్మద్ సర్దార్, నరేష్, సంజయ్, ధన్రాజ్, ప్రశాంత్, సల్మాన్, ఆసిఫ్, కరీం, మణిక్, శేఖర్, ప్రసాద్, రఘు, వలభనేని సత్యనారాయణ, వలభనేని నరసింహ రావు, ప్రకాష్, సత్య రెడ్డి, శేషగిరి రావు మరియు అనేకమంది ప్రముఖులు ఘనంగా పాల్గొన్నారు.ఈ ట్రస్ట్ యొక్క నిరంతర కృషి మియాపూర్, తెలంగాణ వ్యాప్తంగా శాశ్వత ప్రభావాన్ని సృష్టిస్తూ, సామాజిక సేవ , సామాజిక శ్రేయస్సుకు స్ఫూర్తినిస్తోంది.



## శిల్పారామం లో ఆకట్టుకుంటున్న గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ మరియు నృత్య ప్రదర్శనలు.....

మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో నిర్వహిస్తున్న గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ 2025 సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నవి. అద్దాల డ్రెస్ మెటీరియల్స్, అజ్రాక్ బ్లాక్ ప్రింట్ బెడ్‌షీట్స్, , బందీని చీరలు, పటోళ్ల చీరలు , తోలు సంచులు, కార్పెట్స్, మొదలైన వి ప్రత్యేక ఆకర్షణీయంగా ఉన్నాయి . శనివారం శ్రీ పెండ్యాల సిద్ధి కౌండిన్య రమాకాంత్ గాత్ర కచేరి అలరించింది. వయోలిన్ పై శ్రీ అరుణ్ మరియు మృదంగం పై శ్రీ వరుణ్ రవిచందర్ సహకరించారు. శ్రీమతి వైదేహి సుభష్ శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, జతిస్వరం, రీతిగౌళ వర్ణం, పదం, స్వాతి తిరుణాల్ కీర్తనం, బృందావన సారంగీ తిల్లానా అంశాలను శ్రీకృతి, వైభవి, హాస్య, రిషిత, హాసవిత, మోక్షిత, లాస్య, మనస్విని, వంశిక, గాయత్రీ, లాస్య మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.

## హెూప్ ఫౌండేషన్ సేవలు భేష్.... ఎస్ బి ఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ విజయ లక్ష్మి..



చందానగర్ వార్త మిర్రర్ : హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పధంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ విజయ లక్ష్మి అన్నారు. హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన 155వ వారం అన్న ప్రసాద కార్యక్ర మానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి హెూప్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ తో కలిసి ప్రజలకు వడ్డించారు. ఈ సందర్భంగా విజయ లక్ష్మి మాట్లాడుతూ... కుండపోతగా కురుస్తున్న భారీ వర్షాన్ని కూడా లెక్క చేయకుండా ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుంది అన్నారు. భారీ వర్షంతో తడుస్తూనే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హెూప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హెూప్ ఫౌండేషన్ చర్మన్ తో పాటు సభ్యులను విజయ లక్ష్మి అభినందించారు...ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఫిలాయపల్లి గ్రామ ప్రజలు క్షేమముకై బలమైన మొక్కుతో అయ్యప్పల శబరిమలై పాదయాత్ర

### - పిల్లాయపల్లి గ్రామం నుంచి శబరిమలై వరకు 45 రోజులు 1300 వందల కిలోమీటర్లు మహా పాదయాత్ర

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

పిల్లాయి పల్లి గ్రామం నుంచి శబరిమలై వరకు మహా పాదయాత్రకు శ్రీకారం చుట్టిన అయ్యప్ప స్వాములు, పిల్లాయపల్లి గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, మంచి పంటలు పండాలని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాలని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధానం గురుస్వామి బండి, రాజేశ్వర్ గౌడ్ గురుస్వామి శిష్యుల బృందం అయ్యప్ప స్వాములు పిల్లాయపల్లి గ్రామం నుంచి శబరిమల వరకు 45 రోజులు 1300/ వందల కిలోమీటర్ల కిలోమీటర్ల వందల మహా పాదయాత్రను నేడు ప్రారంభిస్తున్నారు అయ్యప్ప స్వాములు



## సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిక

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 : మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోల్ల చంద్రయ్య ముదిరాజ్, మునగపాటి నవీన్ పద్మశాలి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన మహేశ్వరం గ్రామ పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లిపెద్దమ్మ పెంటయ్య పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి లికౌకుంట్ల శ్రీనివాస్ పద్మశాలి వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దొడ్డు కృష్ణ యాదవ్, తెల్జీరి శ్రీశైలం యాదవ్, జెల్ల నాగేష్ యాదవ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..



## జూబ్లీహిల్స్‌లో మాగంటి సునీత గెలుపు ఖాయం : సంగిపేట్ నరేష్ కుమార్,

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 :

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు ఖాయమని సంగిపేట్ నరేష్ కుమార్,అన్నారు శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో భాగంగా ఎల్బీనగర్ బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతు చేశారు.ఉపఎన్నిక నేపథ్యంలో డివిజన్ పరిధిలోని బూత్‌లలో నిర్వహించిన గడపగడప ప్రచార కార్యక్రమంలో పాల్గొని జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం తిరిగి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు జూబ్లీహిల్స్ లో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం అని తెలిపారు. వారి వెంట నల్ల నాగిరెడ్డి ,బిక్షపతి చారి ఉన్నారు



## జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు కోసం బోరబండలో పోతగాని గోపాల్ గౌడ్ ప్రచారం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 25... జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని బోరబండ డివిజన్ వినాయక రావు నగర్ పలు బస్తిలలో ఉన్న ఓటర్లను కలసి కమలం గుర్తుకు ఓటు వేసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ బిజెపి నాయకులు ప్రచారం నిర్వహించారు. బూతు నెంబర్ 314 లో ప్రచారం చేస్తున్న ఉప్పల్ నియోజకవర్గ నాచారం డివిజన్ బీజేపీ నాయకులు మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, ఈ ప్రచారంలో నాచారం డివిజన్ నాయకులజిల్లా %శీఎఎ% మోర్చా నాయకులు హనుమంత్ బిరాధర్,డివిజన్ మహిళమోర్చ అధ్యక్షురాలు మంజులవాని,నవీన్ చింటూ ,క్రాంతికుమార్, బోరబండ డివిజన్ నాయకులు అభిషేక్ నాయక్, సాయి పాల్గొన్నారు.

# ఓట్ల చోరీ ప్రజాస్వామ్యానికి కరోనా లాంటి ప్రమాదకరం

### - ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బాల్ నింగని జంగయ్య

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 : మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని ఏఐసీసీ, టీపీసీసీ, మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 15వ డివిజన్లో ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, కాంటెస్టేడ్ కార్పొరేటర్ బాల్ నింగని జంగయ్య ఆధ్వర్యంలోలి ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది, ఉన్న ఓట్లని తీసేసి లేని ఓట్లని చేర్చే విధంగా వివిధ రాష్ట్రాల నుంచి జనాలని తీసుకొచ్చి ఎక్కడైతే ఎన్నికలు ఉంటాయో అక్కడ దొంగ ఓట్లను చేర్చుతున్నారు అని ఎద్దేవా చేశారు. కావున ఎన్నికల సంఘం మొత్తం బిజెపి కనుసన్నల్లో పనిచేస్తోంది. మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని భావించినప్పటికీ నాలుగు నెలల్లోనే ఒక కోటి దొంగ ఓట్లను చేర్చిన ఘనత బిజెపి పార్టీకి దక్కిందని అని ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బాల్నింగని జంగయ్య గారు విమర్శించడం జరిగింది. దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఓట్ల దొంగతనం జరిగిందని లేకుంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేదని రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయ్యే వారిని అనడం జరిగింది. రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా ప్రజలందరూ ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ ఉద్యమంలో భాగం కావాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ



డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్,సీనియర్ నాయకులు నిరుడు శ్రీరాములు,జనరల్ ఎస్సీ డిపార్ట్మెంట్ సెక్రెటరీ కప్పటి ఆంజనేయులు,బి.ఎమ్.సి ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ ఎర్ర సురేందర్,జనరల్ సెక్రెటరీ బోర్ర రమేష్,మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్య సేకరణకు రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలి

### అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



మిర్యాలగూడ అక్టోబర్ 25:-( వార్త మిర్రర్) ధాన్యం సేకరణలో భాగంగా ప్రస్తుత వానాకాలానికి సంబంధించి జిల్లాలోని రైస్ మిల్లర్లు తక్షణమే బ్యాంక్ గ్యారంటీలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.శనివారం ఆమె నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం సబ్ కలెక్టర్ కార్యాలయంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఇంకా బ్యాంకు గ్యారంటీలు సమర్పించని మిల్లర్లు తక్షణమే బ్యాంకు గారెంటీలు సమర్పించాలని కోరారు. ధాన్యం సేకరణలో భాగంగా ప్రస్తుత వానకాలం ధాన్యాన్ని మిల్లర్లు ఎప్పటికప్పుడు వారి మిల్లులలో దించుకోవాలని, రైతులకు ఎలాంటి



ఇబ్బందులు కలిగించవద్దని చెప్పారు. అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాలు, పొలంలోనే ధాన్యం తడిసిపోయేందుకు అవకాశం ఉన్నందున నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని దించుకోవడంలో జాప్యం చేయకుండా మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్లోడ్ చేసుకొని రైతులకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ అవంతిపురంలోని సూర్య తేజ రైస్ ఇండస్ట్రీస్ ను సందర్శించి అక్కడ ధాన్యం ప్రాసెసింగ్ ప్రక్రియను పరిశీలించారు. అంతేకాక బాయిల్డ్ రైసు, డ్రైయర్స్ తదితర అంశాలను మిల్లు యజమానిని అడిగి తెలుసుకున్నారు.నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి. వెంకటరమణ చౌద్దరి, అధికారులు, మిల్లర్లు ఉన్నారు

# విధి కుక్కల దాడులపై పిర్యాదు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 25

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని కుక్కల దాడులపై చర్యల కోరుతు వివిధ ప్రజా సంఘల నాయకులు పురపాలక సంఘం అధికారులు, రాయికల్ పశు సంవర్ధక శాఖ అధికారులకు పిర్యాదు చెయ్యడం జరిగింది. వీధి కుక్కల పునరుత్పత్తి నివారణకు విజ్ఞప్తి జంతు జనన నియంత్రణ చట్టం 2001 ను అనుసరించి విధి కుక్కల నివారణ కు చర్యలు చేపట్టాలని విధి కుక్కల సంఖ్య రోజు రోజుకి పెరిగిపోవడంతో పాటు ప్రజల పై కుక్కలు దాడులు చేస్తున్నాయి. అనేక సార్లు వీటి దాడులలో చిన్నారులు సైతం బలవుతున్నారు. తరుచుగా పలు కాలనిలో వీధికుక్కలు దాడుల ద్వార రోజు రోజు కు బాధితులు పెరుగుతున్నారు. ఇట్టి సమస్య పై అనేక సార్లు అధికారులకు విన్నపించిన స్పందన లేక పోవడం దారుణం. జంతువు వాధ నిషేధం అన్నప్పుడు వాటి ద్వార ఇబ్బందులు ఎదుర్కొకుంటూ ఆసుపత్రి పాలవుతున్నా. మనుషుల మానవ హక్కుల రక్షణ కు ఇవి ఆటకంగా మారాయి. దీనిపై వెంటనే స్పందించి వీధికుక్కలు నివారణ కు పునరుత్పత్తి కాకుండ నివారించవలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుర్మ మల్లారెడ్డి, సామల సతీష్, బొద్దుల శివ కుమార్, గౌనె మహేష్ , మాచర్ల మారుతి, చందా రమేష్ , సింగని వరుణ్ చింతకుంట సాయికుమార్, వీరబత్తిని శ్రీధర్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యా సంస్కరణలకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

### పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే బాలు నాయక్




దేవరకొండ అక్టోబర్ 25 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో శనివారం నాడు నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే బాలు నాయక్ విద్యా సంస్థలు సమాజ అభివృద్ధికి పునాదులని పేర్కొన్నారు. కళాశాల ప్రతిష్టను, మౌలిక సదుపాయాలను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు.కళాశాల పేరును



ఆధునిక నమూనా విద్యా సంస్థగా తీర్చిదిద్దుతూ, ప్రజలకు ప్రత్యేక సేవలందించిన మాజీ మంత్రి జైపాల్ రెడ్డి పేరుతో అభివృద్ధి చేసే విషయంపై చర్చలు జరిపినట్టు తెలిపారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించేందుకు, శిక్షణా ప్రమాణాలను పెంచేందుకు, అవసరమైన వాటిని తక్షణమే గుర్తించి అమలు చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొని తమ విద్యా కాలపు జ్ఞాపకాలను తలుచుకున్నారు. కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు ముందుకు రావాలని పూర్వ విద్యార్థులను ఎమ్మెల్యే కోరారు.ఈకార్యక్రమంలో శ్రీశైల దేవస్థాన ట్రస్ట్ మెంబర్ చిలువేరు కాశీనాథం, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ సుంకరి రమేష్, పూర్వ విద్యార్థి నాయకులు రాము చౌహాన్, లాలు నాయక్, ఇల్లెంతుల శ్రావణ్, కొండయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కబడ్డీ ఎంపికైన విద్యార్థులను సత్కరించిన ఆర్కే సేవా ఫౌండేషన్

దేవరకొండ అక్టోబర్ 25 వార్త మిర్రర్ :ఇటీవల జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ -14 బాలికల విభాగంలో దేవరకొండ నుండి కబడ్డీ మాస్టర్ చరణ్ ఆధ్వర్యంలో పఠాన్ చెరువు లో జరిగిన కబడ్డీ పోటీలకు వెళ్లిన ప్లేయర్స్ లో జాతీయ స్థాయి లో రాష్టం నుండి ఇద్దరు ఎంపిక అవడం అందులో మన దేవరకొండ నుండి వి.ఉదీపాన ఎంపిక అవ్వడం మనకు ఎంతో గర్వ కారణం అని ఆర్కే సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ కొనియాడారు. ఈ సందర్భంగా త్వరలో గుజరాత్ లో జరిగే పోటీలకు మా వంతు సహాయం చేస్తారని చెప్పారు. కోచ్ చరణ్ వారి పట్ల శ్రద్ధ,వారిలో నైపుణ్యం పెంపోంధించి జాతీయ స్థాయి లో ఎంపిక అయ్యేలా ప్రోత్సహించిన తీరు అభినందనియం అని సీనియర్ జర్నలిస్ట్ ముసిని అంజి తెలిపారు. అనంతరం వారిని ఫౌండేషన్ సభ్యులు సన్మానం చేసి జ్ఞాపికను ప్రదానం చేసారు. కోచ్ చరణ్ మాట్లాడుతూ వారికీ సహకరించినందుకు ధన్యవాదములు తెలుపుతూ జాతీయ స్థాయి లో ఎంపికైన ఉదీపాన కు చేయూత, సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ ఉప అధ్యక్షులు కరాటే మాస్టర్ శ్రీను, ఎండీ అన్వార్, జనరల్



సెక్రటరీ పొట్ట విజయ్ కుమార్, డాన్స్ మాస్టర్ జగన్,శరత్, గుండాల వెంకట్ యాదవ్,కొండ ప్రేమ్ కుమార్, టీ. ప్రతాప్,ఆకాష్,జగన్, కిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## అందెల ఆగమయ్య కి నివాళులు అర్పించిన గంగాపురం కిషన్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 : రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు తండ్రి అందెల ఆగమయ్య ఇటీవల స్వర్గస్తులయ్యారని తెలిసి కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి శనివారం అందెల శ్రీరాములు నివాసానికి చేరుకొని ఆగమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శ్రీరాములు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కార్పొరేషన్ బిజెపి సీనియర్ నాయకులు తదితరులు నివాళులు అర్పించారు.



## ఆడెపు వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించినఎమ్మెల్యేబాలు నాయక్

పీ. ఏ. పల్లి అక్టోబర్ 25 వార్త మిర్రర్ ::పిఏ పల్లి మండలంలోని దుగ్యాల గ్రామానికి చెందిన క్యూ న్యూస్ ఆడేపు సతీష్ తండ్రి ఆడెపు వెంకటయ్య రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆడేపు వెంకటయ్య గారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.వారితో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా , సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఊరు మధ్యలో నీటి నిల్వ లార్వా తో విష జ్వరాలు వ్యాప్తి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 25

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని రెండవ వార్డులో ఇండ్ల మధ్యలో ఆగిన నీరు నిల్వ ఉండి, డెంగ్యూ తదితర దోమలు వ్యాప్తి పెరిగిన ప్రజలు విష జ్వరాలపాలు అవుతున్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టగా పట్టణంలోని వీధుల్లో నీటిని తొలగించ వలసిన పురపాలక సంఘం అధికారులు నిర్లక్ష్యం వహించడంతో ప్రజలు విష జర్వాలు పలు అవుతున్నారు. కావున తక్షణమే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నల్గొండ ఎంపీ స్థానానికి నిధులు కేటాయించాలని లోక్ సభ చైర్మన్ ను కోరిన ఎంపీ రఘువీర్ రెడ్డి



మిర్యాలగూడ అక్టోబర్ 25:-( వార్త మిర్రర్) నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు కేటాయించేందుకు చొరవ చూపాలని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి కోరారు. శనివారం బిర్లాతో నిర్వహించిన సమావేశంలో కేంద్ర స్థాయిలో పలు ముఖ్య అంశాలపై ఎంపీ రఘువీర్ రెడ్డి చర్చించారు. మౌలిక సదుపాయాలు, విద్య, ఉపాధి, సంక్షేమ కార్యక్రమాలు వంటి రంగాలలో మరింత వేగంగా పురోగతి సాధించేందుకు తీసుకోవాల్సిన అంశాలపై పలు సూచనలు చేశారు. అదేవిధంగా బీబీనగర్ – నడికుడి రైల్వే మార్గం డబ్లింగ్ కోసం స్పీకర్ కూడ రైల్వే మంత్రిని కోరాలని పెర్కొన్నారు.



## జన్మదిన%శీ% సందర్బంగా బట్టల పంపిణీ అన్నదానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 25

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన రుద్రవేని మహేష్ ఆయన జన్మదిన వేడుకలు పురస్కరించుకొని కొండగట్టు ఆలయ ప్రాంగణంలో ఉన్న బిక్షాటకులకు అన్నదానం చేశారు. అనంతరం బట్టలు పంపిణీ చేశారు. జన్మదిన వేడుకల పేరా డబ్బులు వృధా చేయకుండా ఇలా వీధిన పడ్డ అభాగ్యులకు సహాయం అందించడం అభినందనీయం అని పలువురు మహేష్ను అభినందించారు.

## బీసీ రిజర్వేషన్ ల పై కేంద్రం ప్రభుత్వం వైఖరి ని తెలియజేయాలి.. బీసీ స్టూడెంట్స్ జేఏసీ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 25.... ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బీసీ స్టూడెంట్స్ జేఏసీ చైర్మన్ కొమ్మనబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో కేంద్రం ప్రభుత్వం దిష్టి బొమ్మ ను దహనం చేసారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధి గా జేఏసీ గౌరవ అధ్యక్షులు డా. జంపాల రాజేష్, సలహాదారులు వలిగొండ నర్సింహా లు హాజరు అయినారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ లో బీసీ ల 42 శాతం రిజర్వేషన్ బిల్లును ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సమావేశంలో బిల్లు ను ఆమోధించి ప్రవేశ పెడితే అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపినారు.కేంద్రం ప్రభుత్వం పార్లమెంట్ సమావేశంలో ఆమోధించి 9 వ షెడ్యూల్ లో పెట్టాలి అని రాష్ట్ర ప్రభుత్వం బిల్లును రాష్ట్రపతి కి పంపితే ఎటువంటి స్పందన లేదు, కేంద్రం ప్రభుత్వం వెంటనే శీతకాల సమావేశంలో బిల్లు ను 9 వ షెడ్యూల్ లో చేర్చాలి అని వారు డిమాండ్ చేసారు.తెలంగాణ రాష్ట్రము నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రం మంత్రులు, ఎంపీ లు అందరు కూడా కలిసి ప్రధాన మంత్రి గారికి బీసీ రిజర్వేషన్ ల అవ్యశకత ను తెలియజేషి,పార్లమెంట్ సమావేశంలో ప్రవేశ పెట్టి, చట్టం చేసే విధంగా 9 వ షెడ్యూల్ లో పెట్టె విధంగా ఒత్తిడి తేవాలి అని వారు డిమాండ్ చేసారు.బీసీ రిజర్వేషన్ ల మీద తప్పుడు ప్రచారం చేస్తున్న కేంద్రం మంత్రులు మీరు తెలంగాణ బీసీ ఓట్ల మీదనే గెలిచారు కదా, మరి బీసీ ల ఆస్తిత్వం పై మీరు మాట్లాడి, రిజర్వేషన్ అమలకు మీరు కేంద్రం మీద ఒత్తిడి తీసుకు రావాలని లేకపోతే తెలంగాణ ఉద్యమం తరహాలో మీ ఇళ్లను ముట్టడిస్తాము అని వారు హేచ్చరించారు.బీసీ బిల్లును లో ముస్లిం రిజర్వేషన్ లను తీసివేస్తే మద్దతు ఇస్తాము అనే మంత్రులారా, ఎంపీ లారా, గుజరాత్ లో మీ ప్రభుత్వం ఏ విధంగా ముస్లిం ను బీసీ రిజర్వేషన్ లలలో అమలు చేస్తుంది అని వారు తెలిపారు. ముస్లిం లలో కూడా బిసి, బీసీ.. ఏ, బీసీ ..బీ,బీసీఈ కేటగిరిలలో సామజికంగా, ఆర్థికంగా, వెనుకబడిన కులాలలు ఉన్నాయి. మరి వాళ్ళకి రిజర్వేషన్ లు వద్దా అనే విషయం ను బీజేపీ ఎంపీ లను కేంద్రం మంత్రులను అడుగుతున్నాము.ఉస్మానియా యూనివర్సిటీ



విద్యార్థి నాయకులు గా బీసీ ల 42% రిజర్వేషన్ ల బిల్లు ను కేంద్రం వెంటనే పార్లమెంట్ సమావేశాలలో ఆమోదం తెలిపి 9 వ షెడ్యూల్ లో పెట్టాలి, లేకపోతే తెలంగాణ లో మిమ్మల్ని తిరగనీయం, బీజేపీ పార్టీ ని తెలంగాణ లో బీసీ రిజర్వేషన్ ల ద్రోహి గా ఎండాకడుతాము అని వారు తెలిపారు.లేని పక్షం లో తెలంగాణ బీజేపీ కేంద్రం మంత్రులు, ఎంపీ లు రాజీనామా లు చేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో జేఏసీ వైస్ చైర్మన్, అధ్యక్షులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, వెంకట్, చీరాల వంశీ, మామిడాల రవి కుమార్, కోలా శేఖర్, వెంబటి అభిలాష్, శ్రీధర్ యాదవ్, ప్రణయ్ భాస్కర్, సామజిక ఉద్యమం నాయకులు పెండ్యాల విక్రమ్ పురం వెంకటేష్, బాలు, టి ఎస్ ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూషణ్, మాదిగ యూత్ జేఏసీ అధ్యక్షులు మీసాల మహేష్, టి ఎస్ ఎఫ్ ఓయూ నాయకులు వెంకట్, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు అశ్వన్, విద్యార్థి నాయకులు శివ యాదవ్ కార్తీక్, శశి, అనిల్,

## పోలీస్ ఓపెన్ హౌస్ దినోత్సవం వేడుకలలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 25

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, ప్రజలు, పోలీసు శాఖ పనితీరును దగ్గరగా తెలుసుకునే అవకాశం కల్పిస్తారు. ఇందులో భాగంగా శుక్రవారం రోజున కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు జగిత్యాల జిల్లా రాయికల్ పోలీస్ స్టేషన్ సందర్శించి వివిధ రకాల విషయాలు తెలుసుకున్నారు. పోలీస్ ఓపెన్ హౌస్ విశేషాలు: పోలీసు విభాగాలు: పోలీస్ స్టేషన్‌లో రిసెప్షన్, కేసుల నమోదు, దర్యాప్తు ప్రక్రియ వంటి వాటిపై అవగాహన కల్పిచారు. సైబర్ నేరాల నివారణ: సైబర్ మోసాలు, ఇతర ఆన్‌లైన్ నేరాల గురించి తెలియజేశారు. పోలీసుల నిఘా వ్యవస్థ నేరస్తులను పట్టుకొనే విధానం, ఉపయోగించే టెక్నాలజీ, నగరంలో సీసీ కెమెరాలు పనితీరు పర్యవేక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సుధీర్ రావు, పోలీసు ఇతర సిబ్బంది పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రవేట్ పాఠశాల డ్రైవర్లు జాగ్రత్తగా బస్సులు నడిపి విద్యార్థులను గమ్య స్థానానికి చేర్చాలి





మిర్యాలగూడ, అక్టోబర్ 25:-( వార్త మిర్రర్) స్కూల్ బస్సులు డ్రైవర్లు జాగ్రత్తగా నడపాలని నల్లగొండ జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్ వాణి కోరారు. శనివారం తెలంగాణ రికగ్నైస్డ్ స్కూల్స్ అసోసియేషన్ (ట్రస్మా)మిర్యాలగూడ శాఖ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల బస్సుల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల బస్సు డ్రైవర్లు క్రమశిక్షణతో, జాగ్రత్తగా బస్సులు నడపాలని, విద్యార్థులను సురక్షితంగా ఇంటివద్ద దింపి మరల పాఠశాలకు తీసుకురావాలని సూచించారు. మొబైల్ ఫోన్లు వాడకుండా, ఓవర్ స్పీడ్‌కి పాల్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.కార్యక్రమంలో స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ వంగాల నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాసచారి, పట్టణ అధ్యక్షుడు వరప్రసాద్, సెక్రటరీ ఓరుగంటి శ్యాంసుందర్, ట్రెజరర్ శ్రీధర్రెడ్డి, నాయకులు మధుసూదన్ రెడ్డి, అమరేందర్రెడ్డి, నర్సిరెడ్డి, వెంకట్, సలీం, దామోదర్, సురేందర్రెడ్డి, జయరాజు పాల్గొన్నారు.మిర్యాలగూడ, అక్టోబర్ 25:-( వార్త మిర్రర్) స్కూల్ బస్సులు డ్రైవర్లు జాగ్రత్తగా నడపాలని నల్లగొండ జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్ వాణి కోరారు. శనివారం తెలంగాణ రికగ్నైస్డ్ స్కూల్స్ అసోసియేషన్ (ట్రస్మా)మిర్యాలగూడ శాఖ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల బస్సుల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల బస్సు డ్రైవర్లు క్రమశిక్షణతో, జాగ్రత్తగా బస్సులు నడపాలని, విద్యార్థులను సురక్షితంగా ఇంటివద్ద దింపి మరల పాఠశాలకు తీసుకురావాలని సూచించారు. మొబైల్ ఫోన్లు వాడకుండా, ఓవర్ స్పీడ్‌కి పాల్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.కార్యక్రమంలో ఎంవీఐలు వి చంద్రశేఖర్, స్వప్న, కె. శ్రీనివాస్,ఎఎంవిఐలు స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ వంగాల నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాసచారి, పట్టణ అధ్యక్షుడు వరప్రసాద్, సెక్రటరీ ఓరుగంటి శ్యాంసుందర్, ట్రెజరర్ శ్రీధర్రెడ్డి, నాయకులు మధుసూదన్ రెడ్డి, అమరేందర్రెడ్డి, నర్సిరెడ్డి, వెంకట్, సలీం, దామోదర్, సురేందర్రెడ్డి, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాక ఫ్యామిలీ ఆధ్వర్యంలో యాదవ సదర్ సమ్మేళనం...

### మేజర్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ పాక పద్మ చిరంజీవి..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 25 : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గాంధీ పార్కులో మొదటిసారిగా నిర్వహిస్తున్న పాక ఫ్యామిలీ యాదవ సదర్ సమ్మేళన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాల్గొనడం జరిగింది. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మొదటిసారిగా సదర్ సమ్మేళన నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉంది.సదరు సమ్మేళనం నిర్వహించిన పాక చిరంజీవి కుటుంబ సభ్యులకు నా అభినందనలు తెలియజేశారు. మాట ఇస్తే తప్పరని యాదవ కులస్తులకు పేరు ఉంది అన్నారు.యాదవకులానికి భవిష్యత్తులో నా తరఫున అన్ని సహకారాలు అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎలక్షన్ లో ఇచ్చిన మాట ప్రకారం నెల్లికంటి సత్యం కు ఎమ్మెల్సీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ పాక పద్మ చిరంజీవి, యాదవ సంఘం నాయకులు చిలకల శ్రీనివాస్ యాదవ్, నల్ల గణేష్ యాదవ్, చినుకుని మల్లేష్ యాదవ్, యువరాజ్, శివ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మునుగోడు ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నరు...



## నిరుపేద చేనేత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కోడెం రాములు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 25 : చౌటుప్పల్ మండల నేలపట్ల గ్రామంలో అనారోగ్యంతో చనిపోయినటువంటి నిరుపేద చేనేత కార్మికుడు చెన్నూరి శ్రీశైలం కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెం రాములు చేతుల మీదుగా 50 కేజీల బియ్యం 2000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ వారి కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఇస్తామని అలాగే ప్రభుత్వం తరఫున వచ్చే అన్ని పథకాలు నా కుటుంబానికి వచ్చేటట్లు చూస్తామని అన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల నాయకులు తడక శ్రీనివాస్, గుర్రం వెంకటేశ్వర్లు, తడక ఆంజనేయులు,గుర్రం శ్రీనివాసులు, గుర్రం శ్రీరాములు, గంజి సురేష్, మరియు కుల పెద్ద మనుషులు తదితరులు పాల్గొనడం జరిగింది,

